


RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

LOKAMTEERU TELUGU DAILY సామాజిక, రాజకీయ దిన పత్రిక

ప్రచురణ : నిజామాబాద్ మంగళవారం 27-08-2024 ఎడిటర్ : బ్యాగల్ శ్రీనివాస్ సంపుటి : 06 సంచిక : 226 పేజీలు : 4 వెల : రూ 2-00

PUBLISHED : NIZAMABAD THUESDAY 27 AUGUST 2024 EDITOR : BYAGAL SRINIVAS VOLUME : 06 ISSUE : 226 PAGES : 4 Rs : 2.00

## రాష్ట్రంలో డెంగీ మరణాలపై నిర్లక్ష్యం

### ఆరోగ్య ఎమర్జెన్సీ ప్రకటించాలని కెటిఆర్ డిమాండ్

హైదరాబాద్,ఆగస్ట్26 ): రాష్ట్రంలో డెంగీ మరణాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డెంగీ మరణాలు లేవని ప్రభుత్వం చెబుతుంది. కానీ వార్తా పత్రికల్లో మాత్రం ఒక్కరోజులో ఐదు మంది డెంగీతో చనిపోయినట్లు వార్తలు వచ్చాయి. డెంగీతో మరో ముగ్గురు చనిపోయినట్లు ఇవాళ కూడా వార్తా పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఈ డేటాను ఎవరు దాచిపెడుతున్నారు..? ఎందుకు దాచిపెడుతున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరిపడా మందులు లేవు.. చాలా హాస్పిటల్స్‌లో ఒక్కో బెడ్‌పై ముగ్గురు, నలుగురు ఉండి ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ పరిస్థితిని సీరియస్‌గా పరిగణించి, రాష్ట్రంలో హెల్త్ ఎమ్జ్గం÷న్సీ ప్రకటించాలని సీఎస్ శాంతికుమారికి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# చెరువుల ఆక్రమణలను వదిలేది లేదు

### తెలంగాణ వ్యాప్తంగా గుర్తించి చర్యలు
### ఆధారాలతో ఎవ్వరైనా ఫిర్యాదు చేయొచ్చు
### హైడ్రా చర్యలను సమర్థించిన మంత్రి పొన్నం



హైదరాబాద్,ఆగస్ట్26(ఆర్ఎన్ఎ): గ్రేటర్ హైదరాబాద్‌పరిధిలో హైడ్రా చేపట్టిన అక్రమ కట్టడాల కూల్చివేతల పై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా.. ముందు రాజధాని నగరంలో, తరువాత అన్ని జిల్లాల్లో చెరువులు ఆక్రమణకు గురయ్యాయో వివరాలు సేకరించి వాటిని పునరుద్ధరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. భౌగోళిక పరిస్థితుల్లో వాతావరణ కాలుష్యం నుండి వాతావరణాన్ని పరిరక్షించుకోవడానికి, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి గతంలో ఉన్న చెరువులకు ప్రభుత్వ లెక్కలకు రికార్డులకు అనుగుణంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా చెరువుల పరిరక్షించుకోవాలని స్వచ్ఛంద సంస్థలకు, గతంలో ఇక్కడ చెరువు ఉండే అని తెలిసిన వారు స్థానికులు ఎవరైనా పోలీసు, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే పని.. చెరువుల పరిరక్షణ స్థానికులదేనని అన్నారు. ప్రభుత్వానికి ఎవరి మీద రాజకీయ కక్ష సాధింపు లేదని తేల్చి చెప్పారు. హైడ్రాకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది.. ప్రభుత్వం చేస్తున్న పనిని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు హర్శిస్తున్నారన్నారు. ఎవరికైనా అన్యాయం జరిగింది అంటే న్యాయ స్థానాలు ఉన్నాయని అన్నారు. చెరువుల పరిరక్షకులు అందరూ ఎక్కడెక్కడ అక్రమణకు గురయ్యాయో వాటి ఆధారాలు సంబంధిత అధికారులకు ఇవ్వాలన సూచించారు. 33 జిల్లాల్లో ఎక్కడైనా గ్రామాలు, మండలాలు,పట్టణాలు, మున్సిపాలిటీ చెరువులు ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాల్లో మీకు ఉన్న అవగాహన, ఆలోచనను ప్రభుత్వం దృష్టికి తీసుకురండని పిలుపునిచ్చారు. ప్రజలంతా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

# ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి

### గతంలో ఇచ్చిన హామీ మేరకు సాగాలి
### సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

హైదరాబాద్,ఆగస్ట్26(ఆర్ఎన్ఎ): ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ను ఉచితంగా అమలు చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఉచితమని చెప్పి.. ఇప్పుడు ఫీజులు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. అధికారులకు లక్ష్యాలు విధిస్తూ ప్రజలను వేధిస్తున్నారని విమర్శించారు. ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలయ్యేలా చూసే బాధ్యత భారాస తీసుకుంటుందన్నారు. ఎన్నికలకు ముందు అన్ని ఫ్రీ అన్నారు.. ఇప్పుడేమో ప్రతిదానికి ఫీజులు వసూలు చేస్తున్నారంటూ హరీశ్‌రావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఎల్ఆర్ఎస్(భూముల క్రమబద్ధీకరణ) పథకాన్ని పూర్తి ఉచితంగా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. ఒకవైపు రుణమాఫీ కాక, రైతు బంధు రాక రైతన్నలు ఆవేదన చెందుతుంటే, మరోవైపు విషజ్వరాలతో సామాన్య ప్రజలు ఆసుపత్రుల పాలై, ఖర్చులు భరించలేక అల్లాడుతున్నారు. ఇలాంటి ప్రధానమైన సమస్యలను పరిష్కరించి ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన మీ ప్రభుత్వం, ఎల్ఆర్ఎస్ ఫీజులు వసూలు చేయాలని కలెక్టర్ స్థాయి నుంచి పంచాయతీ సెక్రెటరీ వరకు ఉన్న యంత్రాంగం మీద తీవ్ర ఒత్తిడి చేస్తున్నది. పంచాయతీ సెక్రెటరీలు, బిల్ కలెక్టర్లు రోజుకు మూడు నాలుగు సార్లు ఫోన్లు చేస్తూ ప్రజలను వేధిస్తున్నారు. ఫీజులు



చెల్లించకుంటే లేఅవుట్లు రద్దు చేస్తామంటూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నారు. డిమాండ్ నోటీసులు ఇస్తూ టగ్గంట్లు పెట్టి మరీ మొత్తం 15వేల కోట్లు వసూళ్లు చేయాలని ఆదేశాలివ్వడమంటే ప్రజల రక్తమాంసాలను పీల్చడమే. మీ ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎల్ఆర్ఎస్ అంటే దోపిడీ అన్న మీరు.. ఈ రోజు ప్రజలనెందుకు దోపిడీ చేస్తున్నారో సమాధానం చెప్పాలి.

నాడు ఫ్రీఫ్రీఫ్రీ అని, నేడు ఫీజు ఫీజు ఫీజు అంటున్నారు. ప్రజలు దాచుకున్న సొమ్మును నిలువునా దోచుకునే కుట్ర చేస్తున్నారు. స్వయంగా మీతో సహా ప్రస్తుతం మీ కేబినెట్‌లో సహచరులుగా ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వంటి నేతల మాటలను మీకు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయించే బాధ్యత బీఆర్ఎస్ తీసుకుంటుందని స్పష్టం చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కవితకు బెయిల్ వస్తుందన్న నమ్మకం

### ఢిల్లీకి వెళ్లిన కెటిఆర్ బృందం
### ఎమ్మెల్యేను వెంటేసుకుని పయనం



హైదరాబాద్,ఆగస్ట్26( బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , హరీష్ రావుతోపాటు 20మంది ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లారు. లిక్కర్ స్కామ్ లో అరెస్ట్ అయి జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ పై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఖచ్చితంగా బెయిల్ వస్తుందన్న నమ్మకంతో కేటీఆర్ ఉన్నారు. అందుకే జైలు నుంచి వచ్చే కవితకు స్వాగం చెప్పేందుకు అందరితో కలిసి వెళ్తున్నట్లుగా బీఆర్స్ లవర్గాలు చెబుతున్నాయి. కవిత మార్చి పదిహేనో తేదీ నుంచి జైల్లో ఉన్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి కూడా క్రమంగా దిగజారుతోంది. అదే సమయంలో ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో నిందితులకు వరుసగా బెయిళ్లు వస్తున్నాయి. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం సిసోడియాకు బెయిల్ కూడా ఇచ్చింది. కవిత తరఫున ప్రమఖ లాయర్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తున్నారు. దీంతో ఈసారి కవితకు బెయిల్ తప్పకుండా వస్తుందని బీఆర్ఎస్ నమ్మకం పెట్టుకుంది. కవితకు వచ్చే వారంలో బెయిల్ వస్తుందని గత నెలాఖరులో కేటీఆర్ భావం వ్యక్తం చేశారు. అయితే బెయిల్ రాలేదు. వాయిదా పడింది. ఇప్పుడు విచారణ జరుగుతూండటం.. సీబీఐ, ఈడీ కూడా.. బెయిల్ విషయంలో పెద్దగా అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం లేదని భావిస్తున్నారు. ఇప్పటికే సుదీర్ఘ కాలంగా కవిత జైల్లో ఉన్నారు. సీబీఐ చార్జిషీట్లు కూడా నమోదు చేసింది. దర్యాప్తుకూడా పూర్తయిందని తెలిపింది. ఈ క్రమంలో బెయిల్ అవకాశాలు మెరుగుపడినట్లుగా బీఆర్ఎస్ న్యాయవిభాగం నిపుణులు అంచనా వేస్తున్నారు. మరో వైపు రాజకీయ పరమైన కారణాలు కూడా కవితకు బెయిల్ దక్కడానికి కారణం కాబోతున్నాయని కొంత కాలంగా ప్రచారం గుప్పుమంటోంది. కానీ అలాంటి ప్రచారం కోర్టుల్ని అవమానించడమేనని జేపీ నేత బండి సంజయ్ ఘాటుగా తిప్పికొడుతున్నారు. కవితకు బెయిల్ వస్తే.. తర్వాత తెలంగాణలో రాజకీయ పరిణామాలు కూడా వేగంగా మారే అవకాశం ఉంది. కేసీఆర్ చాలా కాలంగా బయట కనిపించడం లేదు. ఆయన పూర్తిగా ఫామ్ హౌస్ కే పరిమితయ్యారు. ఇటీవలి కాలంలో పార్టీ నేతల్ని కూడా కలవడం లేదు. కవిత జైల్లో మగ్గిపోతూండటం వల్లనే ఆయన మానసిక వేదనకు గురవతున్నారని.. కకవిత విడుదలైన తర్వాత కేసీఆర్ రాజకీయంగా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందన్న అభిప్రాయాన్ని బీఆర్ఎస్ నేతలు వ్యక్తం చేస్తున్నారు. కవితకు మంగళవారం బెయిల్ లభిస్తే ... తీహార్ జైలు నుంచి ఆమెకు పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికే అవకాశం ఉంది. తర్వాత కవిత రాజకీయ భవిష్యత్ పై ఆమె నిర్ణయం ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# యూపిఐ తరహాలో యూఎల్ఐ సేవలు

### డిజిటల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ జర్నీలో యూఎల్ఐ కీలక భూమిక
### ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ వెల్లడి



బెంగళూరు,ఆగస్ట్26(ఆర్ఎన్ఎ): యూపీఐ సేవల ద్వారా డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరో కొత్తతరహా సేవలకు నాంది పలకనుంది. రుణాలు తీసుకోవడాన్ని సులభతరం చేయడం కోసం యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ ను జాతీయస్థాయిలో త్వరలో లాంచ్ చేయనుంది. గతేడాదే 'ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్' పేరిట పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన ఆర్‌బీఐ.. అవి సత్ఫలితాలు ఇవ్వడంతో త్వరలో దేశవ్యాప్తంగా సేవలు అందించేందుకు సిద్ధమైంది. డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో యూపీఐ ఏవిధమైన పాత్ర పోషిస్తోందో.. రుణ వితరణలో యూఎల్ఐ కూడా అదే పాత్ర పోషించబోతోంది. దేశ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ జర్నీలో యూఎల్ఐ కీలక భూమిక నిర్వహించబోతోందని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. బెంగళూరులో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన దీనిపై మాట్లాడారు. భూ రికార్డులు మొదలుకొని, ఇతర ముఖ్యమైన డిజిటల్ ఇన్ఫర్మేషన్ ఆధారంగా యూఎల్ఐ పనిచేస్తుందని చెప్పారు. దీనివల్ల రుణ ఆమోద పక్రియ సరళతరం కానుందని తెలిపారు. రుణం పొందేందుకు డాక్యుమెంటేషన్ పక్రియ అవసరం ఉండదని శక్తికాంతదాస్ వివరించారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ, వ్యవసాయ రుణాల జారీ వేగవంతం కానుందని పేర్కొన్నారు. గతేడాది ఆగస్టు 17న ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్ పేరిట పైలట్ ప్రాజెక్ట్‌ను లాంచ్ చేశారు. ఆర్‌బీఐకి చెందిన రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ ద్వారా దీన్ని చేపట్టారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు సెకన్లలో జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే భారతదేశంలో రిటైల్ డిజిటల్ చెల్లింపు వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే వచ్చినయూపిఐ చెల్లింపు వ్యవస్థ విజయవంతమైంది.

ఈ నేపథ్యంలో రుణ ఆమోదం వ్యవస్థ క్రమబద్ధీకరించబడుతుందని, తద్వారా చాలా తక్కువ సమయంలో ప్రజలకు రుణాలు ఇవ్వబడతాయన్నారు. తక్కువ మొత్తంలో రుణాలు తీసుకునే వారు దీని వల్ల ఎంతో ప్రయోజనం పొందుతారని గవర్నర్ అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ తర్వాత యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ ని త్వరలో దేశవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ తెలిపారు. ఈ ప్లాట్‌ఫారమ్‌లో బహుళ డేటా ప్రొవైడర్లతో పాటు రుణ సంస్థలు వివిధ రాష్ట్రాల భూ రికార్డులను కూడా కలిగి ఉంటాయన్నారు. దీని ద్వారా మరింత డిజిటల్ సమాచారం అందుబాటులో ఉంటుందని శక్తికాంత దాస్ చెప్పారు. దీంతో చిన్న, గ్రామీణ ప్రాంతాల వ్యక్తులకు తక్కువ సమయంలో సులభంగా రుణాలు ఇవ్వవచ్చన్నారు. ఈ వ్యవస్థ ద్వారా భారీ డాక్యుమెంటేషన్ నుంచి బయటపడతారని చెప్పారు. ముఖ్యంగా వ్యవసాయం, ఎంఎస్ఎస్ఈ రంగానికి సంబంధించిన వ్యక్తులు రుణం తీసుకోవాలనుకునే వారికి మంచి ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.

# అద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాలు

### సుసంపన్నమైన లద్దాఖ్ నిర్మాణమే లక్ష్యం
### ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ,ఆగస్ట్26(ఆర్ఎన్ఎ): కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్‌కు సంబంధించి ప్రధాని మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ ప్రాంతంలో కొత్తగా ఐదు జిల్లాలు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. ఎక్స్ వేదికగా ప్రకటించారు. దీనికి సంబంధించిన కార్యచరణ త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా..'సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన లద్దాఖ్‌ను నిర్మించేందుకు ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఐదు కొత్త జిల్లాలు ఏర్పాటు చేయాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్ణయించింది. షామ్, నుబ్రా, జన్‌స్కర్, ద్రాస్, చాంగ్‌థాంగ్ అనే ఐదు జిల్లాలను త్వరలో ఏర్పాటు చేయనున్నాం. దీని ద్వారా పాలన మరింత పటిష్టం అవుతుంది. ఇకపై ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఫలాలు మెరుగ్గా అందుతాయి. లద్దాఖ్ ప్రజలకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం' అని రాసుకొచ్చారు. 2019లో అప్పటి ఎన్డీయే ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసి జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. ఒకటి జమ్మూకశ్మీర్ అయితే మరొకటి లద్దాఖ్. అప్పట్నుంచి లద్దాఖ్ ప్రాంతంలో లేహ్, కార్గిల్ అనే రెండు జిల్లాలు మాత్రమే ఉన్నాయి. ఈ ప్రాంతం కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలో ఉంటుంది. తాజా నిర్ణయంతో జిల్లాల సంఖ్య ఏడుకు పెరగనున్నాయి. దీనిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ సైతం స్పందించారు. లద్దాఖ్ ప్రజలకు మంచి పాలన అందించేందుకు ఇది ఒక మంచి అవకాశం ఆయన చెప్పారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో కేంద్ర ప్రభుత్వ ఫలాలు కిందస్థాయి వరకూ చేరుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లద్దాఖ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ ఓ ట్వీట్ చేశారు.

# పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల కిరాతకం

### ప్రయాణికులపై దుండగుల కాల్పులు
### 23 మంది దుర్మరణం చెందినట్లు గుర్తింపు

లాహోర్,ఆగస్ట్26(ఆర్ఎన్ఎ): పాకిస్థాన్‌లో దారుణం చోటుచేసుకుంది. కొందరు సాయుధులు రహదారిని అడ్డగించి, వాహనాల నుంచి ప్రయాణికుల్ని కిందికి దింపేసి కాల్పులు జరిపారు. బలూచిస్థాన్ లోని ముసాఖెల్ జిల్లాలో సోమవారం జరిగిన ఘటనలో 23 మంది ప్రాణాలు కోల్పోయారని డాన్ మీడియా సంస్థ వెల్లడించింది ముసాఖెల్ జిల్లాలోని రరాషమ్‌లోని రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. కొందరు సాయుధులు దారిని అడ్డగించి, అటుగా వస్తోన్న బస్సులు, ట్రక్కుల్లో నుంచి ప్రయాణికుల్ని దింపి, వారి గుర్తింపు తనిఖీ చేశారు. తర్వాత వారిపై కాల్పులు జరపడంతో 23 మంది మృతి చెందారు. అంతేగాకుండా వాహనాలకు నిప్పుపెట్టారు. పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన ప్రయాణికులే లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు మీడియా పేర్కొంది. పోలీసు ఉన్నతాధికారులు కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. బలూచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగ్టీ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలోనూ ఈ తరహా ఘటనలు చోటుచేసుకున్నాయి. గతేడాది అక్టోబర్‌లో పంజాబ్‌కు చెందిన ఆరుగురు కూలీలను గుర్తుతెలియని సాయుధులు కాల్చి చంపారు. బలూచిస్థాన్‌లోని కెచ్ జిల్లాలో ఆ దారుణం చోటుచేసుకుంది. అవి లక్షిత హత్యలని అప్పట్లో పోలీసులు పేర్కొన్నారు. 2015లో జరిగిన ఘటనలో 20 మంది నిర్మాణ రంగ కార్మికులు కన్నుమూశారు.

# సంపాదకీయం

మంగళవారం 27-08-2024

## కేంద్రాన్ని నిలదీసే బాధ్యత చంద్రబాబుదే !

తెలుగువారు ఉన్నతంగా ఉండాలని ఆకాక్షించిన ఎపి సిఎం చంద్రబాబు నాయుడు ఉద్దేశ్యం, లక్ష్యం మంచిదే అయినా అందుకు అనుగుణంగా అడుగులు వేయాలి. ఆయన ఇప్పుడు ఎన్‌డిఎ ప్రభుత్వంలో కీలక భాగస్వామి. అందువల్ల తన పరిధి మేరకు కేంద్రంతో పోరాడాలి. సాగిలపడే రాజకీయాలకు స్వస్తి పలకాలి. అభివృద్ధి విషయంలోనూ, ప్రజలు ఎదుర్కొంటున్న జిఎస్టీ లాంటి సమస్యలపైనా గట్టిగా నిలదీయాలి. అప్పుడే చంద్రబాబును కూడా ప్రజలు పూర్తిగా నమ్ముతారు. కేంద్రం ఇంతకాలం నాన్చివేత ధోరణతో ఏకపక్షంగా వ్యవహరించింది. ఇప్పుడు ఉమ్మడి నిర్ణయాలకు అవకాశం ఏర్పడింది. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలతో పాటు, ఉమ్మడి ఎపి విభజన సమస్యలపైనా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ దృష్టి సారించాల్సి ఉంది. ఈ విషయంలో మొహమాటాలకు పోకుండా..కాలయాపనకు తావులేకుండా కేంద్రంపై ఒత్తిడి తేవాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి దశాబ్దం కావస్తోంది. విభజన హామీలు అన్నీ అలాగే ఉన్నాయి. తాంబూలాలు ఇచ్చాం తన్నకు చావండి అన్న రీతిలో కాంగ్రెస్ విభజన చేసింది. తల్లినిబిడ్డను వేరు చేశారని ఆ తరవాత మోడీ అన్నారు. ఎవరు అధికారంలోకి వచ్చినా సమస్యలు మాత్రం గట్టెక్కలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. కేంద్రం అండగా లేకున్నా..సరైన సమయంలో పనులు చేయకున్నా..నిధులు విడుదల చేయకున్నా..అరకొర నిధులే విడుదల చేసినా.. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మాత్రం నెట్టుకు పోతున్నాయి. ఇదే క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో అప్పులు మోయలేనంతగా తయారయ్యాయి. గతలంఓ పాలన చేసిన కెసిఆర్, జగన్ వల్ల రెండు తెలుగు రాష్ట్రాలు అప్పులమూటను ప్రజల నెత్తిన పెట్టాయి. వ్యవసాయం, విద్యుత్ రంగాల్లో ఇంకా ప్రకగతి సాధించాల్సి ఉంది. తిరుగులేని విజయాలు నమోదు చేసుకోవాలంటే కేంద్ర సహకారం కూడా కావాలి. పారిశ్రామిక ప్రగతి, ఐటి విస్తరణకు తోపడ్పాటు అవసరం. ఎపి రాజధాని అమరావతికి 15వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించినా..వాటిని అప్పులు రూపంలో ఇవ్వడం సరికాదు. ఈ క్రమంలో ఎపికి ప్రత్యేకహోదా అన్నది ఇక ముగిసిన అధ్యాయం కావడంతో కనీసం అభివృద్ధి పథకాలతో అయినా ఆదుకోవాలి. వివిధ రంగాల్లో తోడ్పాటు అందించాలి. దశాబ్దకాలంగా దీనిపై దాగుడు మూతలు ఆడారు. చంద్రబాబును విమర్శించి గద్దెనెక్కిన జగన్ కూడా దాగుడు మూతల్లో ఆరితేరారు. తన కార్యం నెరవేరితే చాలన్న తీరులో ఆయన కేంద్రంతో సఖ్యంగా ఉన్నా..ఎపికి ఒనగూరిన ప్రయోజనం లేకుండా పోయింది. వ్యక్తిగత ఆస్తులు పెంచుకున్నారు. కేంద్రాన్ని నొప్పించకుండా కాలం వెళ్లబుచ్చుతూ వచ్చారు. రాజధాని అన్నది లేకుండా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడంలో కెసిఆర్ తన స్వార్థం చాటారు. అప్పులు చేసి, పనికిరాని ప్రాజెక్టుకు కట్టారు. ఒక్క కాళేశ్వరమే గాకుండా మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి భారీ జలాశయాలను నిర్మించి, రైతులను రాష్ట్రాన్ని నిండా ముంచారు. విద్యుత్ నిరంతరంగా ఉంటే పారిశ్రామకి ప్రగతికి ఢోకా ఉండదని భావించి ఇందులో దేశంలోనే ఎవరూ చేయని సాహసం చేశానని చెప్పుకున్నారు. తీరా అధికారం కోల్పోయాక లెక్కలు తీస్తే అందులోనూ అప్పుడు చేశారు. ఎపిలో కేంద్రం అడందండలు ఇచ్చినా..నిధులు సమకూర్చినా పోలవరం ఇంకా నానుతూనే ఉంది. రాజధాని అమరావతి అటకెక్కింది. రెండు రాష్ట్రాల మధ్య ఈ పదేళ్ల కాలంలో జరిగిన అభవృద్ధిని పోల్చడానికి ఇంతకన్నా గీటురాళ్లు అక్కర్లేదు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు తరవాత రాష్ట్రాలకు ప్రత్యేక హోదాలను పక్కన పెట్టారు. ఈ కారణంగానే ఎపికి ప్రత్యేక హోదా అన్న అంశం ఇక తెరపైకి రావడం లేదు. మళ్లీ దీనిపై పోరాడాలన్న ఆలోచన కూడా సరికాదు. అయితే ఎపితో పాటు తెలంగాణ సమస్యలను పరిష్కరించి నిధులు కేటాయించే విషయంలో కేంద్రం ఉదారంగా ఉండాలి. అనేక సమస్యలు ఉన్నాయి. వాటిని త్వరితగతిన పరిష్కరించే ప్రయత్నం చేయాలి. రాష్ట్రాల మధ్య అంతరాలు లేకుండా చూడాలి. రాష్ట్రాలు బలపడేలా కేంద్రం అందుకు సహకరించాలి. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలను అభివృద్ధి లో ముందుండేలా చేయాలి. ఇందులో భాగంగా ఎపి విభజనకు సంబంధించిన సమస్యలను త్వరగా పరిష్కరించాలి. ఆంధ్రప్రదేశ్‌కు ఐదేళ్లపాటు ప్రత్యేక హోదా ఇస్తామనీ, పన్ను రాయితీలను కల్పిస్తామనీ, ఆదాయంలో ఉన్న వ్యత్యాసాన్ని భర్తీ చేస్తామనీ ఆనాటి ప్రధాని మన్మోహన్ చెప్పిన హామీలేవీ అమలుకు నోచుకో లేదు. రాష్ట్రంలో బాగా వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి ప్యాకేజీకి కూడా అతీగతీ లేదు. రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధుల కేటాయింపు విషయమై కేంద్రం నోరు మెదపడం లేదు. విభజన సమస్యలు,అసెంబ్లీ సీట్ల పెంపు, ఉద్యోగుల పంపకాలు, కొత్త రాష్ట్రానికి రాజధాని నిర్మించడం, ఆర్థికంగా అండగా నిలబడడం వంటి సమస్యలన్నీ మిధ్య అని తేలిపోయింది. ఇప్పటికీ పదేళ్లు పూర్తి అయినా... ఇంకా అనేక సమస్యలు వెన్నాడుతూనే ఉన్నాయి. ఆయా సమస్యలను ఎంత త్వరగా పరిష్కరించారో వాటిని బట్టి కేంద్ర ప్రభుత్వ పనితీరును గుర్తించాల్సి ఉంటుంది. కానీ ఈ విషయంలో కేంద్రం పనితీరు గత కొన్నేళ్లుగా పరిశీలిస్తున్నా సానుకూల ధోరణి కానరావడం లేదు. ఏడు మండలాలను ఆగమేఘాల మీద ఎపిలో కలుపడానికి చొరవ చూపిన తెగువ మిగతా విషయాలపైనా చూపివుంటే ఈ పాటికి విభజన సమస్యలు కొలిక్కి వచ్చేవి. కీలక నిర్ణయాలు సత్వరంగా తీసుకుంటే వాటి ఫలాలు ప్రజలకు చేరుతాయి కనుక ప్రభుత్వం త్వరగా నిర్ణయాలు తీసుకోవాలి. నదీజలాల విషయంలో కూడా తాత్సారం కారణంగా తరచూ విభేదాలు వస్తూనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా అవసరం లేదని, విభజన చట్టంలో పేర్కొన్న హామీలన్నీ నెరవేర్చామం టున్నారు. కనుక రాజకీయ నాయకులు కూడా ఈ విషయమై రాజకీయం చేయకుండా ఎపి అభివృద్ధితో పాటు ఆర్థికంగా కేంద్రసాయంపై పోరాడాలి. రాజధాని లేకుండా కొత్త రాష్ట్రం మనుగడ సాగుతోంది. ఇచ్చిన హామీ ప్రకారం వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకరించాలి. రెవెన్యూ లోటులో రాష్ట్రం ఉంది. రాయలసీమ, ఉత్తరాంధ్ర మొత్తం ఏడు జిల్లాలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రమే సహకరించి పూర్తి చేయాల్సి ఉంది.

## కాచాపూర్ లో పి ఏ సి ఎస్ సొసైటీ ఏర్పాటు



కామారెడ్డి జిల్లా ఆగష్టు 26 లోకంతీరుకామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం కాచాపూర్ గ్రామంలో నూతనంగా పి ఏ సి ఎస్ సొసైటీ ని ఏర్పాటు చేశారు.దీని కోసం ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలి షబ్బీర్ ఎంతగానో కృషిచేసి ముఖ్యమంత్రితో మాట్లాడి ఏర్పాటు చేయించారు.గతంలో కాచాపూర్ లో సొసైటీ ఉండేది.అక్కడి రైతులు డిఫాల్ట్ కావడం వల్ల అక్కడ సొసైటీని గత పది సంవత్సరాల క్రితం రద్దయింది. అక్కడి రైతులను బస్వాపూర్ సొసైటీకి అటాచ్ చేశారు.దీంతో రైతులు చాలా ఇబ్బందులు ఎదురుకున్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ధర్నాలు చేసి రోడ్లెక్కిన ఎంతో ప్రయత్నం చేసిన లాభం లేకుండా పోయింది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత షబ్బీర్ అలీ ప్రత్యేక శ్రద్ధ వహించి ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలు తీసుకువెళ్లి సోమవారం కాచాపూర్ గ్రామానికి సొసైటీ ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తూ ఆర్ అండ్ బి గెస్ట్ అతిథి గృహంలో షబ్బీర్ అలీని ఘనంగా సన్మానించి, గజమాలతో సత్కరించారు.

## బస్సు ఢీకొన్న ప్రమాదస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే





ఎల్లారెడ్డి ఆగస్టు 26 (లోకం తీరు ) ఎల్లారెడ్డి మండల పరిధిలో కామారెడ్డి ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై హాజీపూర్ తండా మూలమలుపు దగ్గర ఆర్టిసి బస్సు చెట్టును ఢీకొనడంతో విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ హుటా హుటిన ప్రమాద స్థలానికి చేరుకొని సొంత ట్రస్ట్ అంబులెన్స్ లో క్షతగాత్రలను ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. వైద్యులతో మాట్లాడి క్షతగాత్రలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం సంబంధిత రోడ్డు భవనాల శాఖ అధికారులతో మాట్లాడి రోడ్డుకు ప్రమాదంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, అదేవిధంగా ప్రమాదకరమైన మూల మలుపుల వద్ద స్పీడ్ బ్రేక్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, అధికార ప్రతినిధి నాగం గోపికృష్ణ, నాయకులు వెంకట్రాంరెడ్డి, సామెల్, విద్యాసాగర్,శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారు



కామారెడ్డి జిల్లా ఆగష్టు 26 లోకంతీరుకామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్‌అలీ కామారెడ్డి నియోజక వర్గానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్) చెక్కులను లబ్దిదారులకు సోమవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూగత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్‌ఎఫ్ ఫైళ్లను ముఖ్యమంత్రితో మాట్లాడి కామారెడ్డి నియోజక వర్గంలో దాదాపు 300 మందికి సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.చెక్కులు ఎవరు పంచారు అనేది ముఖ్యం కాదు ఎవరు మంజూరు చేయించారనేది ముఖ్యమన్నారు.మేము బేశ జాలాలకు వెళ్ళమని పేదలకు సహాయంగా అండగా నియోజక వర్గం ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు.అలాగే సోమవారం రుణమాఫీ పై కొన్ని ఫిర్యాదులు వస్తున్నాయి.కో ఆపరేటివ్ సొసైటీ బ్యాంకుల్లో పోడు భూములు, అసైన్మెంట్ భూములపై రుణాలు రద్దు కాలేదని అంటున్నారు. దీనిపై షబ్బీర్ అలీ వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడారు.ఎవరు కూడా అధైర్యపడవద్దని అందరికి రుణాలు మాఫీ జరుగుతాయని మూడో విడత రెండు లక్షల రుణమాఫీ కూడా మొదలైందని తెలిపారు. ఎవరికి రుణమాఫీ జరగలేదు వారందరూ తమ తమ సమస్యలను మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా అందరికీ రుణ మాఫీ జరిగేలా చూస్తామన్నారు.

## చెట్టును ఢీ కొన్న ఆర్టీసీ బస్సు

ప్రయాణికులకు తీవ్ర గాయాలు

క్షతగాత్రులను ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు









ఎల్లారెడ్డి ఆగస్టు -26( లోకం తీరు ) చెట్టును ఢీకొన్న ఆర్టీసీ బస్సు ఘటనలో ప్రయాణికులకు తీవ్ర గాయాలైన ఘటన సోమవారం మధ్యాహ్నం ఎల్లారెడ్డి మండల పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి మండలంలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై హాజీపూర్ తండా మూలమలుపు వద్ద బస్సు డ్రైవర్ ఎదురుగా వస్తున్న బస్సును తప్పించబోయి రోడ్డు పక్కనే చెట్టును ఢీకొనడం జరిగిందన్నారు.ఈ ప్రమాదంలో ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. బస్సులో ప్రయాణిస్తున్న పలువురికి తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స కోసం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

## సకాలంలో ఓ పాజిటివ్ రక్తాన్ని అందజేసిన ఐవీఎఫ్ సభ్యులు

- రక్తదాతను అభినందించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



కామారెడ్డి జిల్లా ఆగష్టు 26 లోకంతీరుహైదరాబాదులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో అత్యవసరంగా కమలాదేవి (65) కి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించారు. కాటేదాన్ కు చెందిన ఐవీఎఫ్ సభ్యులు ఓరుగంటి మల్లేష్ గుప్తా మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి 24 వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ సమాజంలో రక్తదానం యొక్క ఆవశ్యకతను చాటిచెబుతున్న ఓరుగంటి మల్లేష్ గుప్తాను ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రత్యేకంగా అభినందించారు. ఐవీఎఫ్ సభ్యులు రక్తదానానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. రక్తదానం చేయాలనుకున్న వారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కు తెలియజేయాలన్నారు.

## మురళి కృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు





నిజామాబాద్, ఆగస్టు 26(లోకంతీరు):నిజామాబాద్ నగరంలో ఆర్మూర్ రోడ్ లో గల శ్రీ మురళీకృష్ణ ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని, సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ కృష్ణుని కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు వనపర్తి రాములు ఆలయ కమిటీ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు సుమతి రంగారెడ్డి , మచ్చ చంటయ్య, తైలం కొండ బాలరాజు, తదితరులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## పట్టణంలో కార్ల షోరూమ్ ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు





కామారెడ్డి జిల్లా ఆగష్టు 26 లోకంతీరుకామారెడ్డి పట్టణంలో కియా కార్ల షోరూంను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సోమవారం ప్రారంభించారు.ప్రముఖ కార్ల కంపెనీ కియా కామారెడ్డి జిల్లా కేంద్రంలో కియా కార్ల షోరూం జిల్లా వాసులకు అందుబాటులోకి తెచ్చింది. షోరూం యాజమాన్యంతో కలిసి రిబ్బన్ కటింగ్ చేసి పూజలు నిర్వహించి కామారెడ్డి ప్రజలకు కియా కార్ల షోరూం అందుబాటులోకి తెచ్చింది చాలా సంతోషమైన విషయం అన్నారు. ఇంతకు ముందు కార్లు కొనడానికి హైదరాబాద్ వెళ్లాల్సి వస్తుంది. సోమవారం మన పట్టణంలోని ఏ మోడల్ కారైనా కొనే సౌకర్యం ఈ సంస్థ మనకు అందుబాటులోకి తెచ్చిందన్నారు.

## పేకాట స్థావరం పై దాడి ఐదుగురు అరెస్ట్‌రూ.44వేల స్వాధీనం



బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 26 ( లోకంతీరు )వేల్పూర్ మండల కేంద్రంలో పేకాటస్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు.విశ్వసనీయ సమాచారం మేరకు సీపీ కల్మేశ్వర్ ఆదేశాలతో ఆదివారం రాత్రి పేకాటస్థావరంపై టాస్క్ ఫోర్స్ ఏసీపీ విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి ఐదుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.44,980 నగదు, ఐదు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.వేల్పూర్ పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ సిబ్బంది, సూచించారు. వేల్పూర్ పోలీస్ స్టేషన్ లో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగనాథ్ తెలిపారు.

## గండిపేట చెరువుపై అవగాహనా కార్యక్రమం

### అక్రమాలు తొలగించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు

రంగారెడ్డి ఆగస్టు 26 (న్యూస్ పల్స్) గండిపేట వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో హైడ్రా మద్దతుగా గండిపేట చెరువు పై అవగాహన సదస్సు నిర్వహించారు. చెరువు చుట్టూ ఏర్పడిన అక్రమాలను తొలగించేందుకు, ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వెల్ఫేర్ సొసైటీ తో పాటువిద్యార్థులు కూడా పాల్గొన్నారు. గత పది సంవత్సరాల క్రితంహిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ చుట్టుపక్కప్రాంతంలోచాలా భూములు ఉండేటివి. ఇప్పుడు చుట్టుపక్కల ప్రాంతాల్లో భూమిని కబ్జా చేసి బహుళ అంతస్తు భవనాలు నిర్మించారు. దీన్నివల్లా నీటి కాలుష్యం గాలి కాలుష్యంఏర్పడుతుంది అన్నారు. భూమి కబ్జాకు గురైప్రమాదం నికిఉంది అన్నరు. భవిష్యత్ తరాల పిల్లల కోసం ఆలోచన చేసిపర్యావరణాన్ని కాపాడం కోసంఈప్రభుత్వం హైడ్రా ఆపరేషన్ఎంతో అద్భుతంగా ఉంది అని అన్నారు. గతం ప్రభుత్వం హయాంలో రాజకీయ నాయకులు అండదండలతో ఎంతోమంది ప్రజాప్రతినిధుల ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్, గండిపేట ప్రాంతంలో అనేక అక్రమ నిర్మాణాలు వెలిసాయి. కొన్నివేల ఎకరాలతొలగించడంతోపాటు,ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ పరిసారాల్లో, పర్యావరణాన్ని రక్షించడం కోసం ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# అమీనాపూర్ పాఠశాల కూలిన ప్రహరీగోడ దెబ్బతిన్న తరగతి గదులు ఎలా చదువుకోవాలి సార్లు?







బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 26 (లోకంతీరు )వేల్పూర్ మండల కేంద్రంలోని అమీనాపూర్ గ్రామంలో సోమవారం ఉదయం సుమారు 6:45 నిమిషాలకు జిల్లా ప్రాథమిక విద్య పథకము పాఠశాలలో ప్రహరీగోడ కూలిపోయింది. విద్యార్థులు ఉంటే పెద్ద ప్రమాదం జరిగేదని విద్యార్థులతల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈరోజు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పాఠశాలకు సెలవు ఉండటంతో పెను ప్రమాదం తప్పిందిని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు.గత నాలుగైదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పాఠశాల తరగతి గదులకు. వేల్పూర్ మండలం అమీనాపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల వర్షపు నీటికి దెబ్బతిన్న పాఠశాల తరగతి గదులను పూర్తిగా గదుల పై కప్పులు వర్షపు నీరు కారుతుండటంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురౌతూ పాఠశాలలో పిల్లలు నీళ్ల లో చదువుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

కురుస్తున్న వర్షాలతో రూఫ్ పైనుంచి నీళ్లు కురుస్తున్నాయి. పురాతన భవనం కావడంతో పైకప్పు దెబ్బతిందని, విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరుగక ముందే కొత్త భవనం నిర్మించాలని ప్రజలు తరుపున డిమాండ్లు వస్తున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి ప్రజలు కోరుతున్నారు..

## హైడ్రాకు పెరుగుతున్న మద్దతు

### బిఆర్ఎస్ విమర్శలపై మండిపడ్డ కోదండరెడ్డి
### రాష్ట్రవ్యాప్తంగా ఆక్రమణలు కూల్చేయాలన్న నేతలు



హైదరాబాద్,ఆగస్ట్26 హైడ్రాకు రోజురోజుకూ మద్దతు పెరుగుతోంది. అటు పొలిటికల్‌గా.. ఇటు సామాన్యుల నుంచి మద్దతు పెద్ద ఎత్తున వస్తోంది. ముఖ్యంగా ఎన్ కన్వెన్షన్ కూల్చివేత హైడ్రాకు కావల్సినంత మద్దతును కూడగట్టింది. అన్ని వర్గాల ప్రజలు దీనిపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రాపై సొంత పార్టీలో ఇబ్బందులు వస్తాయని తొలుత సీఎం రేవంత్ రెడ్డి భావించారు. కానీ ఎమ్మెల్యేలంతా రేవంత్ నిర్ణయానికి మద్దతు పలుకుతున్నారు. తెలంగాణ సర్కార్ హైడ్రాను ఏర్పాటు చేసి చెరువులు, కుంటలు, నాలాలు రక్షిస్తోందని కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... దూరదృష్టితో హైడ్రాను ఏర్పాటు చేసిందన్నారు. రాజకీయాలకు అతీతంగా హైడ్రా పనిచేస్తుందని తెలిపారు. ప్రొటెక్షన్ ఆఫ్ లేక్స్ కమిటీ కూడా గతంలో వేసిందే అని చెప్పుకొచ్చారు. రాష్ట్ర విభజన కాకముంటే కాంగ్రెస్ సర్కార్ 2030 వరకు హెచ్ఎమ్‌డీఏ ద్వారా మాస్టర్ ప్లాన్ రూపొందించిందన్నారు. తాగునీటి అవసరాల కోసం కూడా మాస్టర్ ప్లాన్‌లో లేక్స్ ప్రొటెక్షన్ చేయాలని నిర్ణయం తీసుకుందన్నారు. 2014 నుంచి అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అక్రమ నిర్మాణాలకుమద్దతు చేసిందని ఆరోపించారు. హైడ్రా ఏర్పాటు చేసి ప్రజల మన్నన్నలు పొందుతున్న సీఎం రేవంత్‌పై ఎంఐఎం, బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సామాన్య ప్రజలు పూర్తిగా మద్దతు ఇస్తున్నారన్నారు. ప్రజలు కూడా ర్యాలీ చేస్తున్నారన్నారు. హుస్సేన్ సాగర్ కాపాడుకోవాలని విజయభాస్కర్ రెడ్డి కాలంలో బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు, నెక్లస్ రోడ్ ఏర్పాటైందన్నారు. తొమ్మిదన్నరేళ్ల కాలంలో చెరువులను ఎందుకు కాపాడలేదని హరీష్ రావును కోందండరెడ్డి ప్రశ్నించారు. కేవలం ప్రబుత్వంపై విమర్శలు చేయడమే బిఆర్ఎస్ లక్ష్యంగా ఉందన్నారు. ప్రకృతిని కాపాడడానికి చెరువులు కాపాడాలన్నారు. హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల కోసం కృష్ణ, గోదావరి నీటిని తీసుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ సర్కారే రానున్న 30 ఏళ్ల వరకు తాగునీటి కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించారని తెలిపారు. ధర్మం కోసం భగవత్ గీతను కూడా స్ఫూర్తిగా తీసుకున్నా అని సీఎం రేవంత్ నిన్న చెప్పారన్నారు. హెచ్ఎండీలో అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని కోదండరెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఇకపోతే హైడ్రా లాంటి వ్యవస్థను రాష్ట్రమంతటా విస్తారించాలని రేవంత్‌కి ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేస్తున్నారు. హైడ్రాపై అభినందనలు తెలుపుతూ రేవంత్‌కి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, విప్ అడ్లూరి లక్ష్మణ్‌లు లేఖ రాశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో హైడ్రా తరహా వ్యవస్థ కోసం సీఎం రేవంత్‌కి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లేఖ రాశారు.

## త్వరలోనే సొంతింటికల నెరవేరుస్తాం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే





ఎల్లారెడ్డి ఆగస్ట్ - 26(లోకం తీరు ) అర్హులైన ప్రతి ప్రతి ఒక్కరికి సొంతింటి కల నెరవేరుస్తామని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ అన్నారు. సోమారం ఎల్లారెడ్డి మండల పరిధిలో సోమార్ పేట్ రహదారి వద్ద నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంను ఎమ్మెల్యే మదన్మోహన్ పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎంతోమంది పేద ప్రజలు ఇల్లు లేని జీవిస్తున్నారని, కనీసం కొంతమందికైనా ధనవంతు సహాయం చేయాలని సంకల్పంతో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశించారు. డబల్ బెడ్ రూమ్ నిర్మాణా పనులకు అధికారులు నిధులు కోరడంతో మరో రూ. 36 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన వారికి 20 రోజుల్లోపే అందించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. రూ. 205కోట్ల రైతు రుణమాఫీ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 29, 739 మంది రైతులకు రూ. 205 కోట్ల రుణమాఫీ అయిందని ఎమ్మెల్యే మదన్ మోహన్ విలేకరుల సమావేశంలో తెలిపారు. రుణమాఫీ కానీ రైతుల కోసం ప్రభుత్వం రైతు వరుసపంట రుణమాఫీ అనే యాప్ ని రూపొందించింది అన్నారు. ఈ యాప్ నేటినుంచి నమోదు ప్రక్రియ ప్రారంభం కానుందని అన్నారు. మీ మీ గ్రామాలలో ఏవులు ఏవోలు మీ ఇంటి వద్దకే వచ్చే రైతులు వివరాలు నమోదు చేసుకుంటారని కుటుంబ సభ్యుల ఫోటోలు వీటితోపాటు కుటుంబ సభ్యులు ధ్రువీకరణ పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి సంతకంతో వ్యవసాయ శాఖ అధికారులు అందజేయాల్సి ఉందని అన్నారు. రైతు రుణమాఫీ ఎటువంటి అనుమానాలు పెట్టుకోవదని ప్రతి ఒక్కరికి రుణమాఫీ అందించల చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, మున్సిపల్ మాజీ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, అధికార ప్రతినిధి నాగం గోపికృష్ణ, మాజీ జడ్పిటిసి ఉషా గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు సంతోష్ నాయక్, ఎన్ ఎస్ యూఐ మండల అధ్యక్షులు నాగం శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి బాబా ఆశమొల్ల, కాంగ్రెస్ పార్టీ నాయకులు గయాజోద్దీన్, సామెల్,శ్రీనివాస్ రెడ్డి, విద్యాసాగర్, అజార్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న హైడ్రా దూకుడు

### రాయదుర్గంలో ఆక్రమణల కూల్చివేత

హైదరాబాద్,ఆగస్ట్26(ఆర్ఎన్ఎ): నగరంలో హైడ్రా కూల్చివేతలు ఆక్రమణదారుల గుండెల్లో దడ పుట్టిస్తున్నాయి. వరసగా కూల్చివేతలు చేస్తూ అక్రమార్కుల గుండెల్లో హైడ్రా నిద్రపోతోంది. పేద, ధనిక, సినిమా స్టార్లు, రాజకీయ నేతలు ఇలా ఎవరినీ వదిలిపెట్టకుండా కబ్జాలకు అడ్డుకట్ట వేస్తోంది. ప్రభుత్వ స్థలాన్ని అంగులం ఆక్రమించిన తీవ్రంగా స్పందిస్తోంది. తాజాగా శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలో ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. రాయదుర్గం సర్వే నంబర్ 3, 4, 5, 72లోని ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా కట్టిన భవనాలను కూల్చివేస్తున్నారు. అయితే తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా చర్యలు చేపట్టారంటూ జీహెచ్ఎస్‌సీ టౌన్ ప్లానింగ్ అధికారులను స్థానికులు అడ్డుకున్నారు. తమ ఇళ్లను కూల్చవద్దంటూ ఆందోళనకు దిగారు. అధికారులతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అధికారుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి పోలీసులు భారీగా చేరుకున్నారు. పోలీసుల ఆధ్వర్యంలో కూల్చివేతల పర్వం సాగుతోంది. తెలంగాణ ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా వ్యవస్థను తీసుకువచ్చారు. ప్రభుత్వ ఆస్తుల సంరక్షణెళి లక్ష్యంగా ఆ వ్యవస్థను ఏర్పాటు చేశారు. నగరంలో జనాభా పెరిగిపోతుండడంతో ఇష్టాను సారంగా చెరువులు, ప్రభుత్వ భూములు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు.

సరైన పర్యవేక్షణ వ్యవస్థ లేకపోవడంతో ఇన్నాళ్లూ ఆక్రమణదారులు ఆడిందే ఆటగా, పాడిందే పాటగా సాగింది. హైడ్రా రావడంతో నగర పరిధిలో చర్యలు చేపడుతోంది. ఇటీవల సినీనటుడు నాగార్జునకు చెందిన మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్‌ను అధికారులు కూల్చివేశారు. కూల్చివేతలను అడ్డుకునేందుకు ఆయన హైకోర్టును సైతం ఆశ్రయించారు. అయితే ఈ లోపే అధికారులు దాన్ని నెలమట్టం చేశారు. మరోవైపు బీఆర్ఎస్ నేత, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి చెందిన అనురాగ్ యూనివర్శిటీపై కూడా ఆరోపణలు వచ్చాయి. అక్రమంగా భూములు కబ్జా చేసి నిర్మాణాలు చేశారంటూ ఆయనపై ఇప్పటికే పలు కేసులు నమోదు అయ్యాయి. మరోవైపు అధికార పార్టీ నేతలను సైతం హైడ్రా వదిలిపెట్టడం లేదు. ఇలా చిన్నా, పెద్ద తేడా లేకుండా హైడ్రా ఆక్రమణదారుల బెండు తీస్తోంది.

## హైడ్రా కూల్చివేతలు సమర్థనీయమే

### పేదలకు ప్రత్యామ్నాయం చూపాలి
### మీడియాతో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



హైదరాబాద్,ఆగస్ట్26 : తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాను స్వాగతిస్తున్నట్లు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో నారాయణ మాట్లాడారు. హైదరాబాద్‌లో చెరువులు, నాలాలు కబ్జా చేయడం వల్ల వర్షపు నీరు ఎటు వెళ్లాలో అర్థం కావడం లేదు. అందుకే అరగంటపాటు వర్షం కురిస్తే నగరం ముంపునకు గురయ్యే పరిస్థితి వస్తోంది. హైడ్రా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూల్చుతున్నారు. వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పులిమీద స్వారీ చేస్తున్నారు. ఆయన పులి మీద నుంచి దిగొద్దు.. దిగితే మింగేసే ప్రమాదం ఉంది. చెరువుల్లో నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవ చేస్తున్నాయి. ప్రభుత్వ భూములను కార్పొరేట్ శక్తులు కబ్జా చేసి కార్యాలయాలు నడుపుతున్నాయి. ఈ అంశంపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నారాయణ డిమాండ్ చేశారు.భాజపాయేతర రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందనినారాయణ అన్నారు. దేశంలో ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బ తీస్తున్నారని విమర్శించారు. అదానీకి సెబీ దాసోహమైందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై జేపీసీ వేయాలని డిమాండ్ చేశారు.

# హైడ్రా అంటేనే హడలిపోతున్న ఆక్రమణదారులు

> ఆక్రమణదారులు ఎవరైనా చర్యలు తప్పవన్న సంకేతాలు
> ప్రభుత్వంపై ప్రజల్లో భారీగా సానుకూల స్పందన
> గండిపేటలో అనుకూలంగా యువత ప్రదర్శనలు
> కొత్తగా ఇప్పుడు ఓవైసీ వంతు రావడంతో సవాళ్లు

హైదరాబాద్,ఆగస్ట్26(ఆర్ఎన్ఎ): హైడ్రా.. ఇప్పుడు ఈ పేరు వింటే చాలామంది హడలిపోతున్నారు. హైదరాబాద్‌తో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో దీనిపైనే చర్చ జరుగుతోంది. ఆక్రమణల తొలగింపు పర్వాన్ని హైడ్రా గత కొన్ని వారాల ముందు నుంచే చేపట్టగా.. హీరో నాగార్జునకు చెందిన హైదరాబాద్‌లోని ఎన్ కన్వెన్షన్‌ను కూడా హైడ్రా కూల్చివేయడంతో ఇప్పుడు అందరి దృష్టి దీనిపైనే ఉంది. రాజకీయ పార్టీలు కూడా విభిన్న రీతిలో దీనిపై స్పందిస్తున్నాయి. కాగా హైడ్రా బుల్డోజర్లు ఎప్పుడు తమ కట్టడాలు కూల్చేస్తాయో అని హైదరాబాద్‌లోని చాలా మంది టెన్షన్ పడుతున్నారు. హైడ్రాతో ప్రభుత్వం పొలిటికల్ గేమ్ ఆడుతోందని విపక్షాలు విమర్శిస్తుంటే.. ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా.. తగ్గేదేలే అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తేల్చేశారు. అటు ఆక్రమణల తొలగింపునకు హైడ్రా చేపడుతున్న కూల్చివేతలకు కొన్ని వర్గాల నుంచి మద్ధతు లభిస్తోంది. కెసిఆర్ హయాంలోనే ఎన్ కన్వెషన్ కూలుస్తారని అనుకున్నారు. కానీ ఏదో మతలబు జరగడంతో ఆగిపోయింది. నాగార్జున కూడా ఇక తనకు ఢోకా లేదని,కెసిఆర్‌తో అంటకాగారు. ఈ క్రమంలో ఇప్పుడు హైడ్రా నిర్ణయాలపై రాష్ట్ర వ్యాప్తంగా మద్దతు లభిసతోంది. ఎవరు ఆక్రమణ దారులైనా చర్యలు తీసుకోండని ప్రజల్లో సానూకూలత వస్తుంది. రేవంత్ సర్కార్ నిర్ణయాలకు ప్రజలు జేజేలు పలుకుతున్నారు.ఈ క్రమంలో హైడ్రాకు మద్దతుగా గండిపేట వెల్ఫేర్ సొసైటీ సపోర్ట్ వాక్ నిర్వహించింది. ఈ సపోర్ట్ వాక్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ప్రజలు మద్దతు తెలిపారు. ఈ వాక్‌లో భారీగా స్థానికులు, విద్యార్థులు, యువత, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు. చెరువులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ మనది హైడ్రా మనందరిదీ అనే నినాదాలు చేశారు. హైదరాబాద్ లో అక్రమకట్టడాలను హైడ్రా కూల్చివేస్తుండటంతో.. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. తమ కట్టడాలను కూడా కూల్చివేస్తారా? అని భయపడుతున్నారు. హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ తోపాటు పలువురి అక్రమకట్టడాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. దీంతో సోషల్ మీడియాలో హైడ్రా కూల్చివేతలపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. చెరువులను కబ్జా పెట్టి నిర్మించారంటూ పలువురు.. అక్రమ నిర్మాణాలకు సంబంధించిన వీడియోలను పోస్ట్ చేస్తున్నారు. ఇందులో ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసికి చెందిన బిల్డింగ్‌లు కూడా ఉన్నాయి. బండ్లగూడలోని ఫాతిమా ఒవైసీ కాలేజీని హైడ్రా కూల్చివేస్తుందని వార్తలు వస్తుండటంతో ఆయన స్పందించారు. 'పేదలకు ఉచిత విద్యనందించేందుకు 12 బిల్డింగ్‌లు నిర్మించా. కొందరు వీటిపై వక్రదృష్టి పెట్టారు. గతంలో నాపై కాల్పులు జరిగాయి. కావాలంటే మళ్లీ బు÷-లలెట్ల వర్షం కురిపించండి. కత్తులతో దాడి చేయండి. కానీ పేదల విద్యాభివృద్ధి కృషికి అడ్డుపడ కండి' అని అక్బరుద్దీన్ ఒవైసీ తీవ్రంగా స్పందించారు. ఇక, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డిలు తమ కాలేజీలను చెరువులను కబ్జాచేసి కట్టారని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ క్రమంలో వాటిని కూడా హైడ్రా కూల్చివేసేందుకు సిద్ధమైతున్నట్లు సమాచారం. ఎవరు ఎంత ఒత్తిడి తెచ్చినా చెరువులు అక్రమించిన వారి భరతం పడతామని సిఎం రేవంత్ రెడ్డి కూడా స్పష్టం చేశారు. అధర్మం ఓడాలంటే యుద్ధం త ప్పదన్న కృష్ణుడి మాటలు తనకు స్ఫూర్తినిచ్చాయని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు. శ్రీకృష్ణ భగవానుడి బోధనానుసారం చెరువులను కాపాడుతున్నామని ఆయన తెలిపారు. మహానగరంలో చెరువులను చెరబట్టిన వారిపై ఉక్కుపాదం మోపుతున్నామని సిఎం రేవంత్ వెల్లడించారు. నిజాం ఆనాడే హైదరాబాద్‌ను లేక్ సిటీగా గుర్తించి గొలుసుకట్టు చెరువుల నిర్మాణాలు చేపట్టారని సిఎం రేవంత్ తెలిపారు. కరువు వచ్చిన సమయంలో గండిపేట, ఉస్మా న్ సాగర్ హైదరాబాద్ దాహార్తిని తీర్చుతున్నాయని, కానీ, కొందరు ధనవంతులు చెరువుల పక్కనే ఫాంహౌస్‌లు కట్టుకొని, ఆ నాలాలు గండిపేటలో కలిపారని, ఇప్పుడు వాటిని తాగునీటిగా ఉపయోగించేందుకు ఇబ్బందిగా మారిందని సిఎం రేవంత్ తెలిపారు. అలాంటి అక్రమ నిర్మాణాలను వదిలేస్తే ప్రజా ప్రతినిధిగా తాను విఫలమైనట్లేనని, అందుకే ఎవరు ఎంత ఒత్తిడి చేసినా మిత్రులకు ఫాంహౌజ్ లు ఉన్నా హైడ్రా అనే సంస్థను ఏర్పాటు చేసి, చెరువులను ఆక్రమించిన వారిపై ఉక్కుపాదం మోపుతున్నామని సిఎం రేవంత్ అన్నారు. ప్రకృతి విధ్వంసం చేస్తే ప్రకృతి విలయం ఎలా ఉంటుందో చూస్తున్నామ ని, ఇప్పటికే చెన్నై ఉత్తరాఖండ్, వయనాడ్‌లలో ఏం జరిగిందో చూశామని ఆయన గుర్తుచేశారు. హైదరాబాద్ ను రక్షించుకోవాల్సిన బాధ్యత మన పై ఉందని, ఇందులో భాగంగానే చెరువులను రక్షణను ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందని, ఎవరు ఎంత ఒత్తిడి తెచ్చినా చెరువులు అక్రమించిన వారి భరతం పడతామని సిఎం హెచ్చరించారు. ఇకపోతే హైడ్రా తీసుకున్న చర్యలు, కాపాడిన భూముల వివరాలతో కూడిన నివేదిక ప్రభుత్వానికి చేరింది. గత రెండు నెలల నుంచి చెరువుల్లో, పార్కుల్లో, ప్రభుత్వ భూముల్లో చేపట్టిన కూల్చివేతలు, కాపాడిన భూముల వివరాలను ఆ నివేదికలో వివరించారు. ఆదివారంప్రభుత్వానికి హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ తన నివేదికను అందజేశారు. ఓఆర్ఆర్ పరిధిలోని 8 మునిసిపల్ కార్పొరేషన్‌లు, 20 మునిసిపాలిటీలు, 33 పంచాయతీల పరిధిలో వచ్చిన ఫిర్యాదుల మేరకు 18 చోట్ల కూల్చివేతలు జరిపినట్లు కమిషనర్ వెల్లడించారు. జూన్ 27 నుంచి ఈనెల 24 వరకు చేపట్టిన కూల్చివేతలకు సంబంధించిన వివరాలను నివేదికలో పొందుపరిచారు. కూల్చివేతలు చేపట్టిన 18 ప్రాంతాల్లోని కబ్జాల నుంచి 43.94 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్టు ఆ నివేదికలో తెలిపారు. హైడ్రా తీసుకున్న చర్యల్లో ముఖ్యంగా చెరువుల ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లతో పాటు పార్కు స్థలాలను కబ్జా చేసి చేపట్టిన నిర్మాణాలు ఉన్నాయని, ఇందులో పలువురు రాజకీయ నేతలు, సినీనటులు, క్రీడాకారులు కూడా ఉన్నట్టు హైడ్రా నివేదికలో పేర్కొన్నారు. ఎన్‌ఓసిలు లేవు. అనుమతులు అంతకన్నా లేవు. కోర్టు కేసులు, క్రమబద్ధీకరణ లేకుండానే చెరువులను ఆక్రమించు కోవడం, నిర్మాణాలను చేపట్టడం ఈ చర్యలతో బహిర్గతమైనట్టు తెలిపినట్టు సమాచారం. వచ్చిన ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని, సమగ్రంగా విచారణ చేపట్టిన అనంతరం చర్యలు తీసుకున్నట్టు ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన సందర్భంలో తెలియజేసినట్టు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. కొందరు కేసులని, అనుమతులు ఉన్నాయని, ఎన్‌ఓసిలు తీసుకున్నామని చెబుతూ వ్యవస్థలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నట్టు రంగనాథ్ తెలిపారనేది సమాచారం. చింతల్ చెరువులో బిఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక నాయకుడు రత్నాకరం సాయిరాజు అక్రమంగా నిర్మించిన 54 నిర్మాణాలను నేలమట్టం చేసి 3 ఎకరాల 5 గుంటల భూమిని స్వాధీనం చేసుకున్నట్టు ఆ నివేదికలో పొందుపరిచారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని నందగిరిహిల్స్ పార్కు స్థలంలో ఎంఎల్ఎ నాగేందర్ మద్దతుదారుడు ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను తొలగించి 18 గుంటల భూమిని కాపాడినట్టు వెల్లడించారు. ఎంఐఎం పార్టీకి చెందిన బహదూర్‌పురా ఎంఎల్ఎ మహ్మద్ ముబిన్, ఎంఎల్‌సి మిరాజ్ రెహ్మత్ బేగ్‌కు చెందిన రాజేంద్రనగర్ పరిధిలోని శివరాంపల్లి బూమ్‌రుఖ్ ఉద్ దౌలా చెరువులో అక్రమంగా నిర్మించిన ఐదంతస్థుల రెండు భవనాలను, ఒకటి రెండంతస్థుల భవనంతో పాటు మరో భవనాన్ని నేలమట్టం చేసినట్టు రంగనాథ్ తన నివేదికలో వివరించారు. ఈ చెరువు పరిధిలో మొత్తం 46 అక్రమ కట్టడాలను తొలగించడం ద్వారా 12 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనంలోకి తీసుకున్నట్టు పేర్కొన్నారు. గండిపేట్ జలాశయం ఎఫ్‌టిఎల్ పరిధిలోని చిలుకూరు, ఖానాపూర్‌లలో కాంగ్రెస్‌కు చెందిన కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు సోదరుడు పల్లం ఆనంద్, కావేరి సీడ్స్ యజమాని జివి భాస్కర్‌రావు, మంథని అసెంబ్లీ ఎంఎల్‌ఎగా పోటీ చేసిన సునీల్ రెడ్డి, ప్రో కబడ్డీ యజమాని అనుపమ అధికారికంగా అనుమతులు తీసుకోకుండా నిర్మించిన 8 భవనాలు, 14 తాత్కాలిక షెడ్లు, 4 ప్రహరీలను కూల్చివేసినట్టు తెలిపారు.

# సినిమా తీరు




## మహేష్ బాబు పైనే ఇస్మార్ట్ హీరో ఆశలు..!

2019లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో రామ్ కి గుడ్ టైమ్ స్టార్ట్ అయ్యిందని అంతా భావించారు. కానీ ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత ఆయన నుంచి వచ్చిన రెడ్, ది వారియర్, స్కంద సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడ్డాయి. దాంతో మళ్లీ ఇస్మార్ట్ శంకర్ కాంబో పై ఆశ పెట్టుకుని డబుల్ ఇస్మార్ట్ ను చేశాడు. పూరి తో పాటు రామ్ పెట్టుకున్న ఆశలన్నీ కూడా అడియాశలు అయ్యాయి. డబుల్ ఇస్మార్ట్




డిజాస్టర్ గా మిగిలింది. రామ్ ఎలా కమిట్ అయ్యాడు, పూరి ఎలా ఈ సినిమాను తీశాడు అంటూ సినీ విశ్లేషకులు విమర్శలు చేశారు. వరుసగా నాలుగు సినిమాలు ఫ్లాప్ అవ్వడంతో రామ్ నుంచి రాబోతున్న తదుపరి సినిమా ఏంటో అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి దర్శకుడు మహేష్ బాబు దర్శకత్వంలో రామ్ సినిమా ప్రారంభం అయ్యింది. షూటింగ్ కి ప్రస్తుతం ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం అందుతోంది. వచ్చే ఏడాదిలో వీరి కాంబో మూవీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. మాస్ ఆడియన్స్ కోసం అంటూ రామ్ ఇప్పటి వరకు వరుసగా సినిమాలు చేశాడు. కానీ అందులో ఏ ఒక్కటి విజయాన్ని సొంతం చేసుకోలేదు. అందుకే కాస్త క్లాస్ టచ్ తో ఉండే విధంగా మహేష్ బాబు దర్శకత్వంలో సినిమా చేయనున్నట్లు తెలుస్తోంది.రామ్ గతంలో చేసిన కొన్ని క్లాస్ సినిమాలు మంచి విజయాలను సొంతం చేసుకున్నాయి. ముఖ్యంగా నేను శైలజ, ఉన్నది ఒక్కటే జిందగీ, హలో గురు ప్రేమ కోసమే సినిమాలు విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో మరోసారి ఆ తరహా సినిమా చేయాలని నిర్ణయానికి వచ్చాడు. అందుకే మహేష్ బాబుతో అదే తరహా సినిమాను రామ్ చేస్తున్నాడని తెలుస్తోంది. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం రామ్ మరో సినిమా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందే అవకాశాలు ఉన్నాయి. ఆ సినిమా ఫైనల్ అవ్వాల్సి ఉంది. ంశ్రీబనీ ఖీవజీట – సుందరకాండ టీజర్.. నారా రోహిత్ ఈసారి కామెడీగా.. మహేష్ బాబు దర్శకత్వంలో రామ్ చేయబోతున్న క్లాస్ మూవీ తప్పక విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రామ్ ఈ సినిమా పై చాలా ఆశలు పెట్టుకున్నాడు. వరుసగా నాలుగు ఫ్లాప్స్ తర్వాత చేస్తున్న సినిమా అవ్వడంతో ఒత్తిడి అనేది కామన్ గా ఉంటుంది. రామ్ కి కూడా ఆ ఒత్తిడి అనేది ఉండే ఉంటుంది. అయితే క్లాస్ అండ్ సెన్సిబుల్ సబ్జెట్ ను తీసుకోవడం వల్ల గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రామ్ సక్సెస్ అయ్యే అవకాశాలు ఉన్నాయని టాక్ వినిపిస్తుంది. మరి రామ్ ఆశలు నెరవేరి హిట్ కొట్టేనా చూడాలి.

## హాలీవుడ్ నటుడితో అమీజాక్సన్ ధాంపత్య జీవితంలోకి!



బ్రిటన్ బ్యూటీ జాక్సన్ గురించి పరిచయం అసవరం లేదు. ఎవడు, ఐ, 2.ఓ సినిమాలతో ఎంతో ఫేమస్ అయిన బ్యూటీ. టాప్ స్టార్ లతో నటించినా అమ్మడి కెరీర్ మాత్రం ముందుకు సాగలేదు. దీంతో అమీ ఇండియా వదిలి విదేశాలకు వెళ్లిపోయింది. అటుపై జార్జ్ పనియోట్ తో ప్రేమలో పడింది. ఇద్దరు కొన్నాళ్ల పాటు సహజీవనం చేసారు. ఫలితంగా ఆంద్రూ అనూ బాబు జన్మించాడు. కానీ వివాహం మాత్రం చేసుకోలేదు. అటుపై మనస్పర్ధలు రావడంతో దూరమయ్యారు. ఆ తర్వాత కొంత కాలం సింగిల్ గానే లైఫ్ లీడ్ చేసింది. అయితే తాజాగా అమ్మడు హాలీవుడ్ నటుడు ఎడ్ వెస్ట్‌విక్ ని వివాహం చేసుకుంది. వీరిద్దరు కూడా కొంత కాలం ప్రేమించుకున్నారు. ఇప్పుడా వివాహ బంధంతో ధాంపత్య జీవితంలోకి అడుగు పెట్టారు. వివాహం ఇటలీలో జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కొత్త దంపతులకు అభిమానులు విషెస్ తెలియజేస్తున్నారు. వెడ్డింగ్ పిక్స్ ను అమీ జాక్సన్ పోస్ట్ చేస్తూ.. 'కొత్త ప్రయాణం ఇప్పుడే మొదలైంది..' అంటూ ఓ కాప్షన్ కూడా ఇచ్చింది. ఇక అమీ జాక్సన్ ఆరేళ్ల తర్వాత మళ్లీ కంబ్యాక్ అయింది. ఈ ఏడాది అమ్మడు నటించిన తమిళ, హిందీ సినిమాలు ప్రేక్షకుల ముందు కొచ్చాయి. 'మిషన్ చాప్టర్ వన్' అనే తమిళ సినిమా చేసింది. అది జనవరిలో రిలీజ్ అయింది. అలాగే 'క్రాక్' అనే హిందీ సినిమాలోనూ నటించింది. కానీ రెండు పెద్దగా సక్సెస్ అవ్వలేదు. మరి వివాహం తర్వాత కెరీర్ పరంగా కలిసొస్తుందేమో చూడాలి. భర్త హాలీవుడ్ నటుడు కాబట్టి అక్కడ ప్రయత్నాలు చేస్తుందా? అన్నది చూడాలి.

## అందానికే మరో అందం....



## ముఫాసా ట్రైలర్.. మహేష్ సింహం కథ



డిస్నీ రూపొందిస్తున్న "ముఫాసా: ది లయన్ కింగ్" చిత్రానికి టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్ బాబు తన వాయిస్ అందించడం ఇప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. డిసెంబరు 20న ఈ చిత్రం తెలుగులో విడుదల కానుంది. తెలుగు ప్రేక్షకులకు ఈ సినిమాను మరింత దగ్గర చేయాలని డిస్నీ సంస్థ మహేష్ బాబును ముఫాసా పాత్రకు ఎంపిక చేసింది.ఇక ఫైనల్ గా సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు. ముఫాసా ఒక రాజుగా తన గుంపును రాజ్యాన్ని కాపాడుకునేందుకు ఎలాంటి ఒడిదుడుకులు ఎదుర్కొన్నాడు అనే కథాంశంతో ఈ సినిమా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఆధిపత్యం, శత్రువుల మధ్య అడవిలో ఉండే రాజ సింహం అన్నిటికీ సిద్ధంగా ఉండాలి. ఇక మహేష్ ఆ సింహం పాత్రకు తన వాయిస్ తో సరైన న్యాయం చేశాడు.ముఫాస దారి తప్పి స్కార్ అనే టాకా ఫ్యామిలీలో చేరతాడు. ఇక అతనికి ఆ తరువాత ఆ కుటుంబంతో ఏర్పడిన అనుబంధం అలాగే రాజ్యాన్ని కాపాడుకోవాలి అనే ప్రయత్నం కూడా ఆకట్టుకుంటోంది. ట్రైలర్ లో అన్ని రకాల ఎమోషన్స్ ను హైలెట్ చేశారు. ఎంతైనా ముఫాసా బయటవాడే అన్నట్లు మిగతా సింహాలు దూరం పెడతాయి.ఇక అప్పుడప్పుడు ఈ చల్లని గాలి నా ఇంటి నుంచి వచ్చే జ్ఞాపకాలను గుర్తు చేస్తున్నాయి అంటూ మహేష్ చెప్పిన డైలాగ్ తో ట్రైలర్ కు బలం చేకూరింది. అడివికి ఒక్కడే రాజుగా ఉండాలి అని చూసిన శత్రువును ముఫాసా ఎలా ఎదుర్కొన్నాడు అనే అంశం కూడా హైలెట్ అవుతోంది. ఇక 'ఒక్కటిగా పోరాడాలి' అనే నినాదం కథలో అసలైన క్లైమాక్స్ గా అనిపోస్తోంది.చిన్నతనంలో అనాథగా మిగిలిన ముఫాసా ఎలా రాజుగా ఎదిగాడో, అతని కష్టాలు, విజయాలు, కుటుంబం పట్ల ఉన్న ప్రేమతో కూడిన కథను ఈ సినిమా చూపిస్తుంది. మహేష్ బాబు వాయిస్ ఈ పాత్రను మరింత జీవంతో తీర్చిదిద్దనుందని అనిపిస్తుంది. ఈ ప్రాజెక్ట్‌పై మహేష్ బాబు చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు, ముఫాసా పాత్రకు వాయిస్ అందించడం తనకెంతో ప్రత్యేకమైన అనుభవమని సోషల్ మీడియా ద్వారా తెలిపారు.ఇక మరోవైపు పుంబా పాత్రకు బ్రహ్మానందం, టిమోన్ పాత్రకు అలీ వాయిస్ ఓవర్ ఇవ్వడంతో, ఈ చిత్రం కామెడీ మరియు ఎమోషనల్ షేడ్స్ లోనూ ప్రత్యేకంగా నిలవనుంది. డిస్నీ టీమ్ డైరెక్టర్ బారీ జెన్కిన్స్ నేతృత్వంలో రూపొందిస్తున్న ఈ చిత్రం, ఫోటో రియలిస్టిక్ కంప్యూటర్ జనరేటెడ్ ఇమేజరీతో ప్రేక్షకులను కొత్త అనుభవంలోకి తీసుకెళ్లనుంది. ఇక సినిమా వరల్డ్ వైడ్ గా అనేక భాషల్లో డిసెంబర్ 20న విడుదల కాబోతోంది.

## పంజాబ్ కింగ్స్ రిటైన్ చేసే ఐదుగురు ఆటగాళ్లు వీరే.. బయటికొచ్చిన ఫొటో..



2025కి ముందు మెగా వేలం జరగనుంది. దీనికోసం అటు ఫ్రాంచైజీలతోపాటు ఇటు అభిమానులు కూడా ఆసక్తిగా ఉన్నారు. అన్ని జట్లు ఎంపిక చేసిన ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటాయి.లీజ్ తర్వాత మెగా వేలంలో ఎవరు పాల్గొంటారు అని తెలుసుకోవాలని అందరూ ఆసక్తిగా ఉన్నారు. ఆటగాళ్లను రిటైన్ చేసుకునేందుకు సంబంధించి బీసీసీఐ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మార్గదర్శకాలు రాలేదు. ఇటువంటి పరిస్థితిలో, ఒక జట్టు మొత్తం ఐదుగురు ఆటగాళ్లను కొనసాగించవచ్చని తెలుస్తోంది. ఇదిలా ఉంటే పంజాబ్ కింగ్స్ కూడా ఇదే సూచన ఇచ్చింది. పంజాబ్ ఫ్రాంచైజీ గురించి ఒక ప్రత్యేక ఫోటోలను విడుదల చేసినట్లు అభిమానులు సోషల్ మీడియా పోస్టర్‌ను తెగ వైరల్ చేస్తున్నారు. వారు ఎవరో ఇప్పుడు తెలుసుకుందాం..వాస్తవానికి, పంజాబ్ కింగ్స్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో స్పెషల్ ఫొటోను ఉంచింది. ఇందులో శామ్ కుర్రాన్, అర్ష్‌దీప్ సింగ్, హర్షల్ పటేల్, శశాంక్ సింగ్, కగిసో రబాడలతో మొత్తం ఐదుగురిని ఫ్రాంచైజీ కొనసాగించబోతోందని అభిమానులు అంచనా వేస్తున్నారు. దీని గురించి ఫ్రాంచైజీ ఇంకా ఏమీ చెప్పలేదు. మెగా వేలానికి ముందు రిటైన్ చేసేది వీరేనంటూ ఫ్యాన్స్ చెబుతున్నారు.ప్రతి సీజన్‌లాగే, తమ మొదటి ఐపీఎల్ టైటిల్ కోసం ఎదురుచూస్తోన్న పంజాబ్ కింగ్స్ పూర్తి ఉత్సాహంతో ఐపీఎల్ 2024లోకి ప్రవేశించింది. కానీ చివరికి ఆ జట్టు ప్లేఆఫ్‌లకు కూడా చేరుకోలేకపోయింది. మొదటి కొన్ని మ్యాచ్‌ల తర్వాత, రెగ్యులర్ కెప్టెన్ శిఖర్ ధావన్ గాయపడటంతో, శామ్ కుర్రాన్ కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించాడు. అయితే, జట్టు క్రమం తప్పకుండా మ్యాచ్‌లను గెలవలేకపోయింది. దీని కారణంగా టాప్ 4లో చోటు కోల్పోయింది. పంజాబ్ కింగ్స్ ఆడిన 14 మ్యాచ్‌లలో 5 మాత్రమే గెలిచి తొమ్మిదో స్థానంలో నిలిచింది.

## నేటి నుంచి యూఎస్ ఓపెన్.. ఆ ఇద్దరు టైటిల్స్‌ను నిలబెట్టుకునేనా!


### సీజన్ ఆఖరి గ్రాండ్‌స్లామ్ టోర్నీకి సర్వం సిద్ధం

న్యూయార్క్: టెన్నిస్ క్యాలెండర్‌లో ఆఖరి గ్రాండ్‌స్లామ్ టోర్నీ అయిన ప్రతిష్టాత్మక యూఎస్ ఓపెన్‌కు రంగం సిద్ధమైంది. న్యూయార్క్ వేదికగా జరుగబోయే ఈ టోర్నీకి సోమవారం నుంచి తెరలేవబోతోంది. నేటి నుంచి పురుషుల, మహిళల సింగిల్స్ మ్యాచ్‌లు మొదలుకానున్నాయి. డిఫెండింగ్ చాంపియన్లు నొవాక్ జొకోవిచ్ (పురుషుల), కోకో గాఫ్ (మహిళల) తమ టైటిల్స్‌ను నిలబెట్టుకునేందుకు బరిలోకి దిగుతున్నారు.పురుషుల కేటగిరీలో కార్లొస్ అల్కారజ్, జన్నిక్ సిన్నర్, డేనియల్ మెద్వెదెవ్, ఆంద్రీ రుబ్లెవ్, అలగ్జాండర్ జ్వెరెవ్, ఫ్రాన్సెస్ టియాఫో, టేలర్ ఫ్రిట్జ్ వంటి స్టార్లు టైటిల్ వేటలో ఉన్నారు. మహిళల సింగిల్స్‌లో ప్రపంచ నెంబర్ వన్ ఇగా స్వియాటెక్, అరీనా సబలెంక, జాస్మిన్ పలోని, ఎలీనా రిబాకినా, జలెనా ఒస్టపెంకొ, యువ సంచలనం మిర్రా అంద్రీవాతో పాటు పారిస్ ఒలింపిక్ స్వర్ణ విజేత కిన్వెన్ జెంగ్ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. గతేడాది ఇక్కడే తన కెరీర్‌లో 24వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ నెగ్గి 25వ టైటిల్ కోసం ఏడాదిగా వేచి చూస్తున్న జొకోవిచ్ మరోసారి తనకు అచ్చొచ్చిన యూఎస్ ఓపెన్‌లో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ ఏడాది ఆస్ట్రేలియా, ఫ్రెంచ్, వింబుల్డన్ టోర్నీలలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినా ఇటీవలే ముగిసిన విశ్వక్రీడలలో స్వర్ణం సాధించడం జొకోలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది.




## శరీరంలో కనిపించే ఈ తేలికపాటి లక్షణాలు గుండెపోటికి కారణం కావచ్చు, కారణాలు మరియు నివారణ

గుండెపోటు, మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ అని కూడా పిలుస్తారు, గుండెకు రక్త ప్రసరణ నిరోధించబడినప్పుడు గుండె కండరాలకు నష్టం వాటిల్లినప్పుడు సంభవిస్తుంది. కొన్ని గుండెపోటులు తీవ్రమైనవి మరియు ప్రాణాంతకమైనవి అయితే, మరికొన్ని స్వల్ప లక్షణాలతో ఉండవచ్చు. తేలికపాటి గుండెపోటు యొక్క సంకేతాలను గుర్తించడం మరియు సత్వర చర్య తీసుకోవడం మరింత తీవ్రమైన నష్టాన్ని నివారించడంలో మరియు ఫలితాలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ వ్యాసంలో, తేలికపాటి గుండెపోటుకు సంబంధించిన లక్షణాలు, కారణాలు మరియు నివారణ గురించి తెలుసుకుందాం. మీ శరీరంలో కనిపించే ఈ సంకేతాలు తేలికపాటి గుండెపోటు యొక్క లక్షణాలు కావచ్చు, మిమ్మల్ని మీరు ఎలా నివారించుకోవాలో తెలుసుకోండి.. జైలు కాదు, ఉరి కాదు. గరుడ పురాణాంలో రేపిస్టులకు ఎలాంటి శిక్షలు ఉన్నాయో తెలుసా? తరచుగా, గుండెపోటు యొక్క కొన్ని లక్షణాలు శరీరంలో చాలా తేలికపాటివిగా కనిపిస్తాయి, వీటిని మనం విస్మరిస్తాము మరియు భవిష్యత్తులో, అవి ఆరోగ్యానికి హానికరం. తేలికపాటి గుండెపోటు అంటే ఏమిటి, దాని లక్షణాలు ఏమిటి మరియు దానిని ఎలా నివారించవచ్చో ఇక్కడ తెలుసుకుందాం. తేలికపాటి గుండెపోటు గుండెపోటు అనేది తీవ్రమైన ఆరోగ్య సమస్య. అయినప్పటికీ, దాని లక్షణాలు ఎల్లప్పుడూ స్పష్టంగా కనిపించవు. కొన్నిసార్లు గుండెపోటు చాలా తేలికగా ఉంటుంది, ప్రజలు దానిని తీవ్రంగా పరిగణించరు. ఈ తేలికపాటి గుండెపోటును 'మైల్డ్ హార్ట్ ఎటాక్' అంటారు. ఈ హృదయపూర్వక శుభాకాంక్షలతో కృష్ణ జన్మాష్టమిని జరుపుకోండి తేలికపాటి గుండెపోటు అంటే ఏమిటి? తేలికపాటి గుండెపోటు అనేది గుండె కండరాలకు రక్త సరఫరా తగ్గిపోయే పరిస్థితి. ఇది సాధారణంగా గుండె ధమనులలో ఫలకం చేరడం వల్ల జరుగుతుంది, ఇది రక్త ప్రసరణను అడ్డుకుంటుంది. దీన్ని 'మైల్డ్' అని పిలిచినా, నిర్లక్ష్యం చేయకూడని తీవ్రమైన పరిస్థితి. తేలికపాటి గుండెపోటు యొక్క లక్షణాలు తేలికపాటి గుండెపోటు సూక్ష్మ లక్షణాలతో ఉండవచ్చు. తేలికపాటి గుండెపోటు యొక్క లక్షణాలు ఎల్లప్పుడూ స్పష్టంగా కనిపించవు. కొందరు వ్యక్తులు తేలికపాటి లక్షణాలను అనుభవించవచ్చు, మరికొందరు ఎటువంటి లక్షణాలను అనుభవించకపోవచ్చు. × ఛాతీలో నొప్పి లేదా అసౌకర్యం ఉండవచ్చు. లేదా నొప్పి తేలికపాటి లేదా అడపాదడపా × ఎడమ చేయి, మెడ, దవడ లేదా వెనుక భాగంలో నొప్పి. ఈ నొప్పి ఛాతీ నొప్పితో లేదా లేకుండా సంభవించవచ్చు. × శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కూడా ఉండవచ్చు. ఇది తేలికపాటి శ్వాస ఆడకపోవడం నుండి శ్వాస తీసుకోవడంలో తీవ్రమైన ఇబ్బంది వరకు ఉంటుంది. × కొన్నిసార్లు గుండెపోటు అనేది జలుబు లేదా చలిగా అనిపిస్తుంది. × కొన్ని సందర్భాల్లో, మైకము లేదా మూర్ఛ కూడా సంభవించవచ్చు. కొంతమందికి వికారం లేదా వాంతులు కూడా అనిపించవచ్చు. × కొంత మందికి చల్లని చెమటలు × కొంతమందికి గుండెపోటు వచ్చే ముందు శరీరం అలసిపోయి బలహీనంగా



అనిపించవచ్చు.ఈ తప్పులు చేయకండి తేలికపాటి గుండెపోటుకు కారణాలు తేలికపాటి గుండెపోటుకు కారణాలు తీవ్రమైన గుండెపోటుతో సమానంగా ఉంటాయి, వీటిలో: × కరోనరీ ఆర్టరీ వ్యాధి (అంఆ) × అధిక రక్తపోటు × అధిక కొలెస్ట్రాల్ × ధూమపానం × మధుమేహం × ఊబకాయం × గుండె జబ్బు యొక్క కుటుంబ చరిత్ర ఎలా రక్షించాలి తేలికపాటి గుండెపోటును నివారించడానికి జీవనశైలి మార్పులు మరియు వైద్య నిర్వహణ యొక్క కలయిక అవసరం, వీటిలో: ౧ పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు మరియు తక్కువ కొవ్వు పాల ఉత్పత్తులతో కూడిన ఆహారాన్ని తినండి. సంతృప్త కొవ్వు మరియు ట్రాన్స్ ఫ్యాట్ ఉన్న ఆహారాన్ని తినడం మానుకోండి. ౧ నడక లేదా జాగింగ్ వంటి సాధారణ వ్యాయామంలో పాల్గొనడం. ౧ ప్రతిరోజూ కనీసం 30-45 నిమిషాలు వ్యాయామం చేయండి. వ్యాయామం చేయడం వల్ల శరీరం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందుతుంది. ౧ ధూమపానం మానేయండి. ఇది గుండె జబ్బులకు ప్రధాన కారణం. ౧ అధిక ఒత్తిడి గుండె ఆరోగ్యానికి హానికరం. అటువంటి పరిస్థితిలో, మీరు యోగా మరియు ధ్యానం చేయడం ద్వారా ఒత్తిడిని తగ్గించవచ్చు. ౧ అతిగా మద్యం సేవించడం గుండె ఆరోగ్యానికి చాలా హానికరం. అతిగా మద్యం సేవించడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. ౧ శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని అదుపులో ఉంచుకోవాలి. అధిక కొలెస్ట్రాల్ ధమనులను గట్టిపరుస్తుంది, ఇది గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. ౧రక్తపోటు మరియు కొలెస్ట్రాల్ స్థాయిలను పర్యవేక్షించడం మరియు నియంత్రించడం ౧ మీ ఆరోగ్య సంరక్షణ కొరకు క్రమం తప్పకుండా డాక్టర్ ను సంప్రదించడం రెగ్యులర్ చెక్-అప్‌లను పొందడం ముగింపు తేలికపాటి గుండెపోటు మరింత తీవ్రమైన గుండె జబ్బులకు హెచ్చరిక సంకేతంగా ఉంటుంది మరియు లక్షణాలను గుర్తించడం మరియు సత్వర చర్య తీసుకోవడం మరింత తీవ్రమైన నష్టాన్ని నివారించడంలో సహాయపడుతుంది. కారణాలు మరియు నివారణ వ్యూహాలను అర్థం చేసుకోవడం ద్వారా, వ్యక్తులు వారి గుండె ఆరోగ్యాన్ని నియంత్రించవచ్చు మరియు గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.